ఈవారం గ్రహబలం

2-11-75 నుండి 8-11-75 వరకు

ప్రొఫెసర్ మూర్తి. ఎం. ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ. 1-9-1118/20 దయానందనగర్. విద్యానగర్. హైదరాబాద్.44.

కేతువు మేషంలో.
కుజుడు మిథునంలో,
శని కర్కాటకంలో,
శి వరికు శుక్రుడు సింహంలో,
శి నుండి శుక్రుడు కన్యలో,
రవి, బుధరాహువు తులలో,
గురుడు మీనంలో
చంద్రుడు తుల, వృశ్చికం, ధనస్సుల్లో

మేషం

(అశ్వని. భరణి. కృత్తిక 1; ఏప్రిల్15 మే 14 మధ్య జన్మించినవారికి):-

ఈ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయని చెప్పవచ్చు. అయితే మీరు మీ ఆశయసిద్ధికై నిష్ప్రయాసంగా కృషి చేయవలసి యుంటుంది. కొన్ని సందర్భాలలో మీ శ్రమకుమందలి వ్యక్తులతోనూ. ఉన్నతాధికారులతోనూ తగాదాలు రాకుండా తగు ముందుజాగ్రత్తతో వ్యవహరించడం అవసరం. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడం వల్ల మీరేమి మిగుల్చుకొనలేకపోతారు. మీ వృత్తి వ్యాపారాల్లో కాస్త్రాలికంగా కొన్ని సమస్యలు ఏర్పడినా మీరు వాటిని సకాలంలోనే పరిష్కరించి వేయగల్గుతారు. ఉద్యోగాలలో ఉన్నవారు కష్టపడి పనిచేయడం ద్వారా పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం.

వృషభం

(కృత్తిక 2.3.4. రోహిణి. మృగశిర1.2 మే 15-జూన్ 14 మధ్య పుట్టినవారికి):-

ఈ వారం ఎంతో హాయిగానే గడచిపోతుందని చెప్పవచ్చు. అన్నివిధాలా మీ మనస్సునకు సంతోషాన్నిచ్చేసంఘటనలు ఎదురౌతాయని చెప్పడంలో సందేహం లేదు. ఈ వారమంతా మీచేతికి ఆదికమొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. పందులకు వివాదాలకై మీరు విశేషంగా డబ్బు ఖర్చు యగల్గుతారుచే. అయినప్పటికీ మీరు ఇంకా తగినంత హెచ్చు మొత్తాన్నే మీవద్ద నిలువ ఉంచుకొనడానికి వీలుకలుగుతుంది. మీరీ వారంలో తలపెట్టుకున్న కార్య క్రమాన్ని విజయవంతం కాగల్గుతాయని చెప్పడంలో సందేహంలేదు. ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు తప్పక విజయవంతం కాగలవు వృత్తి వ్యాపారాలు త్వరితగతిన అభివృద్ధిని సాధిస్తాయి.

మిథునం

(మృగశిర 3. 4. ఆర్ద్ర. పునర్వసు 1.2.3 జూన్ 15- జూలై 14మధ్య పుట్టినవారికి):-

మీ ఆర్థికస్థితి ఈవారంలో మెరుగుగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా మీరీవారాంతానికి తగినంత హెచ్చు మొత్తాన్నే నిలువచేసుకొనగల్గుతారని చెప్పవచ్చు. వృత్తి వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉన్నా మీరు వాటిని సకాలంలోనే పరిష్కరించి వేయగల్గుతారు. ఉద్యోగాలలో అభివృద్ధికై ప్రయత్నించడానికిది అనుకూలమైన సమయం కాదు. ప్రయాణాలు కొంత క్రమబద్ధంగా ఉన్నా ఏకోరీతిగా మీకు సత్ఫలితాలనే సాధించి పెట్టగల్గుతాయని చెప్పవచ్చు. మీకుసంతరించినే అని విషయాలలోనూ మీ మిత్రుల సహాయ సహకారాలు లభిస్తూనే ఉంటాయి ఆరోగ్యం విషయంలో మాత్రం తగు శ్రద్ధ వహించడం అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి ఆశ్లేష జూలై15 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని శుక్ర శని వారాలలో నిర్వహించడ ప్రయత్నించడం మంచిది. మిగిలా దినాలు మీ కంతగా అనుకూలించకపోవచ్చు. ఈ వారమంతా మీకు మీరు తలపెట్టుకున్న కార్యక్రమాల విజయానికై నిష్ప్రయాసంగా కృషి చేయవలసి యుండడం వల్ల మీ ఆరోగ్యంలో లోపం కలిగే సూచనలున్నాయి. మీ ఆర్థిక స్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. మీ చేతిలో ఉన్న డబ్బుమీ ముఖ్యఅవసరాలకు మాత్రమే సరిపోయేదిగా ఉంటుంది. ఎంత పొదుపునుపాటించినా మీరీవారంలో ఏమాత్రమూ నిలువచేసుకొనలేని పరిస్థితి ఏర్పడవచ్చు. రాజకీయ నాయకులు లేదా ప్రభుత్వోద్యోగులనుండి హానికలుగకుండాతగు జాగ్రత్తలు తీసుకొనవలసి యుంటుంది.

సింహం

(మఘ. పుబ్బ. ఉత్తర ఆగస్టు 15-సెప్టెంబర్ 14 మధ్యపుట్టినవారికి)

సోమ, మంగళ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు మాత్రమేమీకు ఏకాంతయిన విజయాన్ని చేకూర్చగల్గుతాయి. మిగతాదినాలలో మీరు ఏవిషయంలోనూ ప్రత్యేకమైన ఆశలు పెట్టుకొని ప్రయోజనంఉండదు. మీచేతికి తప్పక అందుతుందని మీరు ఎదురుచూచినడబ్బు సకాలంలో అందకపోవడంవల్ల మీరు కొంత ఇబ్బందిని ఎదుర్కొనవలసి యుంటుంది. ఉద్యోగాలలోఉన్న వారు మాత్రం తమవాక్‌చాతుర్యంతో పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులుచేసే సూచనలున్నాయి. ప్రయాణాలు క్రమబద్ధంగా ఉన్నా ఏకాంతయిన సత్ఫలితాలను సాధించి పెట్టగల్గుతాయనే ఆశింపవచ్చు.

కన్య

(ఉత్తర 2.3.4 హస్త. చిత్త.1.2 సెప్టెంబరు 15 అక్టోబరు 14మధ్యపుట్టినవారికి)

ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు బుధ గురువారాలలో అధిక ఫలితాల నీయగల వీలున్నది. అయితే మీరు ఏ విషయంలోనూ తొందరపాటును ప్రదర్శించరాదు. నిగ్రహాన్ని కోల్పోరాదు. మీ ఆర్థికస్థితి సర్వ సాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ఖర్చులుహెచ్చుగాఉన్నా అంతకు మించిన ఆదాయం ఏదోరీతిగా మీకు లభిస్తూఉండడంవల్లమీరేమీ ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు లభిస్తుంది. విందులలో వినోదాలలో పాల్గొంటారు. మీ కుటుంబ వాతావరణం బంధు మిత్రులరాకవల్ల ఎంతో ఆనందకరంగా ఉంటుందని చెప్పవచ్చు. ప్రయాణాలు లాభదయకంగానే ఉంటాయి.

తుల

(చిత్త 3,4 స్వాతి. విశాఖ 1.2.3 అక్టోబరు 15 నవంబరు 14మధ్యపుట్టినవారికి)

ఈ వారం పరిస్థితులు గడచిన వారం కంటే ఏ కొంతయినా మెరుగుగానేఉంటాయని చెప్పవచ్చు. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులుబాలాహెచ్చుగా ఉండడంవల్ల మీరేమాత్రమూ నిలువచేసుకొనే వీలుండదు. మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రం విజయవంతం అవుతాయి, కాని మీ అంచనాలకు విరుద్ధమైన రీతిలో మీకు విజయం లభిస్తుంది. దానివల్ల మీరే ఆశ్చర్యపడకతప్పదు. ఉద్యోగాలలో ఉన్నవారు కష్టించి పనిచేసి తమపై అధికారుల మెప్పును పొందగల్గుతారు. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. శుక్ర శని వారాలలో ఏవైనా శుభవార్తలందవచ్చు.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ జ్యేష్ఠ నవంబరు15 డిసెంబరు 4 మధ్యపుట్టిన వారికి)

బుధ గురువారాలలో మీచేతికి కొంత డబ్బు అందుతుంది. కాని ఖర్చులు మీ ఆదాయానికి మించి ఉంటాయి. అందువల్ల మీరేమి మిగుల్చుకొనే అవకాశముండదు. ఆంతేకాక విపరీతమైన ఖర్చులుఎదురుకొనక తంతానే చేతిలో ఉన్నడబ్బుప్రమాదకరతాతు జారవిడుచుకోవడంవాని జరిగే సూచనలున్నాయి. అందువల్ల మీరేవిషయంలో తగు జాగ్రత్తతో వ్యవహరించడం అవసరం ఉద్యోగాలలోఉన్నవారు పైఅధికారుల నుండి మాటలాకుండా తగు జాగ్రత్తలో మెలగడం అవసరం వృత్తి వ్యాపారాలలో ఏవోసమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. వాటిని పరిష్కరించడంలో మీ సమయంబాలానే ఖర్చవుతుంది. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

ధనస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 డిసెంబర్ 15నవంబరు13 మధ్యపుట్టినవారికి)

పరిస్థితులు గతవారంకన్న మెరుగుగానే ఉంటాయని చెప్పవచ్చు అయినప్పటికీ మీ రేవిషయంలోనూ తొందరపాటుతో వ్యవహరించడం పనికిరాదు. మీరు మంచి చేద్దామని ప్రయత్నిస్తే వాటికి సత్ఫలితాలు బదులు దుష్ఫలితాలే ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఈ వారమంతా ఏదోరీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులుచాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరు ఆశించినంత మొత్తాన్ని నిలువచేసుకొనే వీలుండదు. పైపెచ్చు ఎంతగా మీరు ప్రయత్నించినా అదుపు చేయలేని ఖర్చులు ఎదురౌతాయి. కొన్ని సందర్భాలలో మీరు ఇతరులపై చికాకు పడి కోపగింపకొనడం జరగవచ్చు. మీరీ వారంలో తలపెట్టుకున్న కొన్ని కార్యక్రమాలు మాత్రం విజయవంతం కాగలవీలున్నది.

మకరం

(ఉత్తరాషాఢ.2.3.4శ్రవణం. ధనిష్ఠ1.2 జనవరి14 ఫిబ్రవరి14 మధ్యపుట్టినవారికి)

ఈవారం మీరు హాయిగానే గడిపివేయగల్గుతారని చెప్పవచ్చు మీ పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలు మీ మనస్సుకు ఆనందాన్నిచేకూడుస్తాయి. ప్రయాణాలు సుఖదాయకంగానూ. ప్రయోజనకరంగా కూడా ఉంటాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు కలసివస్తాయి. ఇంతకాలమూ నిరుద్యోగులుగా ఉన్నవారు ఏదో ఒక వృత్తిలోనో ఉద్యోగంలోనో స్థిరపడే అవకాశం ఉంది. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. మీ ఆర్థిక పరిస్థితి ఈవారంలోమీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా మీ నిలువలు కూడా ఏ కొంతయినా వృద్ధి చెందుతాయి.

కుంభం

(ధనిష్ఠ 3. 4. శతభిషం. పూర్వాభాద్ర 1. 2. 3 ఫిబ్రవరి 15 మార్చి 14 మధ్యపుట్టిన వారికి):-

ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు ఒక నెలరోజులలోగా కలసివచ్చే అవకాశాలున్నాయి. వృత్తి వ్యాపారాలలో కూడా అభివృద్ధికరమైన మార్పులకు అవకాశం ఉంది అయితే మీరు ఆశించిన సత్ఫలితాలు వెంటనే లభించలేదని మీరు ఆందోళన చెంది ప్రయోజనంలేదు. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగానే ఉన్నా అంతకు మించిన ఆదాయం ఉండడంవల్ల మీరేమి చింతించాల్సినపని ఉండదు. రాజకీయ నాయకులు క్రమక్రమంగా సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. కోర్టు వ్యవహారాలలో రాజీపడ్డతిని అనుసరించడమే ఉచితం.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర,రేవతి మార్చి 15-ఏప్రిల్ 14 మధ్యపుట్టినవారికి)

శుక్రశనివారాలు మాత్రమేమీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయగల్గుతాయి. మిగిలా దినాలు మీకంతగా అనుకూలపరిణామాలేమీలేకపోవచ్చు అందువల్ల మీరు ప్రస్తుతం ఏ విషయంలోనూ పెద్దగా ఆశలుపెట్టుకొని ప్రయోజనంలేదు. ఉద్యోగాలలో ఉన్నవారుతమపైఅధికారుల వల్లమాటరాకుండా జాగ్రత్తపడాల్సి ఉంటుంది. వృత్తివ్యాపారాలలోఏవోసమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. వాటిపరిష్కార మార్గాలను కనుగొనడంలోనే మీసమయం చాలావరకు ఖర్చయిపోతుంది. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారం మీకు సామాన్యమైన తృప్తినిమాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు చాలాహెచ్చుగా ఉంటాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

40 సం॥ అనుభవం
పరిశుభ్రము బుద్ధులు బేజరులు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
నమస్కారములతో
రజిస్టర్డు
అండ్ కో
గాంధీనూడుల్స్ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ హౌస్, హైద్రాబాద్-12.
ఆఫీసుఫోన్: 42870, ఇంటిఫోన్: 38944

మీకు డాక్టరు కావాలని ఉందా?

తెలుగు భాషలో పోస్టు ద్వారా హోమియో వైద్య విద్య నేర్పి ఎం.డి.హెచ్. ఇవ్వబడును. పూర్తి వివరాలకు సెక్రటరీ, హనిమాన్ హోమియో ఇనిస్టిట్యూట్, 2-1-567/1/1, న్యూ నల్లకుంట, హైదరాబాదు - 500044ను, సంప్రదించండి.

భూగర్భ జల పరిశోధకులు

పాతాళగంగకల ప్రదేశములను కనిపెట్టి వాటిలోతు, వ్యవసాయమునకు సరిపడు జలధారము చెప్పగలరు. కొత్త బావులు. గొట్టపు బావులు త్రవ్వుటకు ముందుగా వీరిని సంప్రదింపండి.

ఎస్. పి. ప్రేమచంద్రరావు,
(బి. ఎస్. సి)
వాటర్ డివైనర్, లిబర్టీరోడ్డు,
(ఇండియన్ బ్యాంకు ఎదురుగా)
3-6-476, హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029
ఫోన్: నెం. 61322
R-6847)

వాసంతి-ఎర్రచీర

—దేవరాజు దామోదర్‌రావు

వాసంతి అప్పుడే క్లాసులోకి అడుగు పెట్టింది. అందరి కళ్ళు ఒక్కసారిగా అటువైపు తిరిగాయి. యింత మందిని ఒక్కసారిగా ఆకర్షించు కొనుటకు కారణం లేక పోలేదు. ఆరోజు వాసంతి ఎర్రచీర కట్టుకొని వచ్చింది. ఎర్రచీర కట్టుకొని వచ్చినంత మాత్రాన వున్న ప్రత్యేకతేమిటిని సామాన్యంగా వాసంతిని. ఆమె ఎర్రచీరను ఎరగని వాళ్ళకు తరుచుండి. అది సహజం. అందుకని వాసంతిని గురించి మరచ్చటించు కునేప్పుడు ఆమె ఎర్రచీరను గురించి తెలుసుకోవటం ఎంతయినా అవసరం.

వాసంతి అప్పుడప్పుడూ ఎర్రచీర కట్టుకొని వస్తుంది. ఆ చీర కట్టుకున్నప్పుడల్లా ఆమెకు ఏదో ఒక విపరీతం జరుగుతూనే వుంది.

మొదటిసారి ఎర్రచీర కట్టుకుంది.నాకు దాకా జ్ఞాపకం. మే మందిరం బహోబరి కర్ఫలోకి వచ్చాం. ఎర్రచీర కట్టుకున్న వాసంతి క్లాసులోకి అడుగుపెట్టింది. అందరి కళ్ళు ఒక్కసారిగా అటువైపు తిరిగాయి. రెడ్డి కిసుక్కున నవ్వాడు "మన డివార్టుమెంట్ ఏం ప్రమాదం వాటిల్లునో కదా భగవాన్ నీవే దిక్కు అని ఒక్కసారి భగవంతుణ్ణి ప్రార్థించాడు" మూర్తి 'డేంజర్ సిగ్నల్ జాగ్రత్తపోతో' అని ప్రకటించాడు రావు ఈ మాటలు తనకు పిరిపిస్తున్నాయన్నట్టు ఒక్కసారివెనక్కి నవ్వుతూ చూసింది వాసంతి.

తనకు తెలుసు ఈ ఎర్రచీర కట్టుకున్నప్పుడల్లా తను పడేవాడ్డు. కాని ఏం చేస్తుంది తన యిష్టాన్ని చంపుకోలేక పోతుంది. తనకు ఈ రంగంటే ఎంతో యిష్టం. తను హైదరాబాద్‌లో వున్నప్పుడు తనకు రోజు స్నేహితులు ఎంతో మెచ్చుకునేవారు. తను ఎంతో అందంగా వుంటానని ఈ చీరలో. బ్యూటీక్వీన్ అనిపిలిచేవారు గూడా. అప్పుడు యీ చీర కట్టుకున్నప్పుడల్లా తనకు అన్నీ శుభాలే గాని అశుభాలు ఎరగదు. అయితే ఎప్పుడయితే కాలేజీలో అడుగు పెట్టిందో అది మొదలుగా తనకు ఈ ఎర్రచీర అచ్చిరావటం లేదు. అయినా ఏం చేస్తుంది. రానురాను ఈ అలవాటును మానుకోవాలి అని అనుకుంటుంది.

వాసంతి యీ విధంగా తలపోస్తూంటె లెక్చరరు క్లాసులోకి రావటం జరిగింది. వాసంతి జాగ్రత్తగా లేచి కూర్చుంది. ఈ విధంగా ఆరోజు కాలేజీలో ఎక్కువగా తిరుగక చేసే ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తూ గడిపింది. సాయంత్రం నాలుగు గంటలకు ఏ విశేషాలు లేకుండగా నే కాలేజీ వదిలారు.

నిజానికి ఈ రోజు వాసంతికి ఎర్రచీర కట్టుకోవాలని ఇష్టమేలేదు. వాళ్ళ అమ్మే బలవంతాన కట్టించి పెంపరాలే యింటికి రమ్మంది. అందుకని ఛ్వరగా యిల్లు చేరే సరికంతో గబగబా మెట్లు దిగుతూ యిల్లుకింద నడకుండ సందాళించుకుని. బస్టాపుకు వెళ్ళి కావలసిన బస్సు రాగానే అందులో ఎక్కి యింటికి వెళ్ళింది. నా యిల్లుకూడ అదే ఇంటి దిగ్గరే కాబట్టి యిద్దరం ఒకే టైపులో దిగాము. ఆమెయిల్లు దాటుతుంటె వాళ్ళింట్లో చాలామంది బంధువులు కనుపించారు. క్షేమంగా యిల్లు చేరిందిగదా యని మనుషులోనే అనుకొని నా యింటి వైపు వెళ్ళాను. వాళ్ళన్న వాసంతిని యింటి వెనుకనుంచి రౌకుకొని వెళ్ళింది.

కొన్ని రోజుల తరువాత వాసంతి ఎర్రచీర కట్టుకుని కాలేజికి వచ్చింది. పరామ సమయంలో మా కంటరికి తన పెళ్ళి కార్డులు యిచ్చింది. ఎలాగు చేయు కొన్ని రోజులలో పెళ్లిపోతాం కాబట్టి అందరం పెళ్ళికెళ్ళేందుకు సిద్ధంయిపోదామన్నాము. తీరా పెళ్ళికి వెళ్ళిన తరువాత చూసే ఆ పెళ్ళి కొడుకు నాకు మేనరికపు బంధువు అందుకని పెళ్ళి అయిన తరువాత మా అమ్మగారు వాళ్ళ పరామర్శలను ఒకిరోజు భోజనానికి పిలిచారు. మాటల సందర్భంలో నేను 'వాసంతి-ఎర్రచీర' గురించి నవ్వుతూ చెప్పాను. దానికి పెళ్ళికొడుకు నవ్వుతూ యింపరా ప్రియుడు. తీరా అసలు సంగతేమంటె. ఆ ఎర్రచీర కట్టుకున్న వాసంతిని. ఆరోజు గుమ్మంలో చూసే పెళ్ళికి వెంటనే ఒప్పేసుకున్నాడని తెలిపాడు.

నా మాటలప్పీ కొట్టేసి. అన్నీ కాక తాయమని చెప్పినా. ప్రమాదాలో,ప్రమోదాలో వాసంతికి ఎర్రచీరకు గల అవినాభావ సంబంధాన్ని మాత్రం కొట్టి వేయలేక పోతున్నాను. మరి మీరేమంటారు?

(సమాప్తమ్)

సింఫోనీలో ప్రయోగాలు

ఫ్రాన్స్ జర్మనీల కృత్రిమ ఉపగ్రహం సింఫోనీ సహాయంతో భారత దేశంలో టెలి కమ్యూనికేషన్ రంగంలో నిర్వహించబడే కొన్ని ఆసక్తికరమైన ప్రయోగాలను గురించి ఈ మధ్య న్యూఢిల్లీలో వెలువడిన ఒక ప్రకటన తెలియజేసింది. 1977లో ప్రారంభమయ్యే ఈప్రయోగం రెండు సంవత్సరాలపాటు నిర్వహించబడుతుంది. భారత అంతరిక్ష వ్యవహారాల పరిశోధన వ్యవస్థ, అంతరిక్షపాలనాశాఖ సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తాయి.

సింఫోనీలాంటి రెండు కృత్రిమ ఉపగ్రహాలు ప్రయోగించబడతాయి. ఇవి భూమధ్యరేఖపై 36,000 కి మీ. ఎత్తున ప్రదక్షిణాలు చేస్తాయి. వీటిని అమెరికా వారు ప్రయోగించారు.

తక్కువ ఖర్చులో నిర్మించడానికి వీలుకల చిన్నతరహా, మధ్యతరహా భూకేంద్రాలను ఉపయోగించుకొనే అవకాశాలను కలుగజేయడం సింఫోనీ ప్రత్యేకత.

భారతదేశంలోని గ్రామాలలో నైట్ కార్యక్రమానికి సంబంధించి ఉపయోగించబడుతున్న అంటెన్నాలలాంటి చిన్నఅంటెన్నాలకు సింఫోనీ నేరుగా ప్రసారం చేయలేదు. టెలికమ్యూనికేషన్లు, టెలివిజన్‌లకు సంబంధించి నూతన పద్ధతులను కనుగొనటం సింఫోనీ లక్ష్యం. పరీక్షలలో 40కి పైగా ప్రయోగాలు నిర్వహించబడతాయి. ఒక సంవత్సరంపాటు వివిధభాగాల పనిని సమీక్షించిన తరువాత ప్రయోగాలను నిర్వహిస్తారు. ఆ తరువాత భారతదేశంలో ప్రయోగాలు ప్రారంభం అవుతాయి.

భవిష్యత్తులో కమ్యూనికేషన్ల పెరుగుదలకు ఈప్రయోగాలు అనుకూలమైనవీ, ముఖ్యమైనవీకూడా. కంఠస్వరం ఉత్పత్తి చేసే విద్యుత్ సంకేతాల నన్నింటినీ ప్రసారము చేయవలసిన అవసరంలేదని కనుగొనబడింది. మచ్చుకు కొన్నివేల సంకేతాలను ప్రసారం చేసినట్లయితే అవతలివైపు ఆ కంఠస్వరం వినవచ్చు. ఈ విధంగా ఇంకా ఎక్కువగా సంభాషణలను ప్రసారం చేయవచ్చు.

ఈపద్ధతిని కృత్రిమ ఉపగ్రహంద్వారా ప్రయత్నిస్తారు. ఇప్పుడు ఒక నూతనపద్ధతిని రూపొందించేందుకుకూడా దీనిని ఉపయోగిస్తారు. ఇప్పుడు సభిన్న ప్రీక్వెన్సీలకు విభిన్న చానలీలు ఉన్నాయి. చేయబోయే ప్రయోగంలో విభిన్న సంభాషణల లోని భాగాలకు నిర్ణీత కాలాన్ని కేటాయిస్తారు. ఇది సెకనులో $\frac{1}{1000000}$ వంతు ఉండవచ్చు. "ఏ" మాటలలోని ఒక భాగం తరువాత "బి" మాటలలోని ఒక భాగం వస్తుంది. వీటి సంకేతాలను అత్యంత త్వరితంగా ప్రసారం చేస్తారు. నిర్దిష్ట కేంద్రాలు తమకు కేటాయించబడిన సంకేత భాగాలను మాత్రమే గ్రహించి వాటిని పూర్తి సంకేతాలుగా మార్చుకొని కంఠధ్వనిగా మారుస్తాయి. ఇదంతా నమ్మలేని విషయంగా కనిపిస్తుంది. కానీ ఇది పనిచేస్తుందని నిపుణులు గట్టిగా చెబుతున్నారు. ఇంతేకాదు. ఇంతకన్నా కూడా ఆధునాతనమైన పద్ధతిని రూపొందించేందుకు వారు కృషిచేస్తున్నారు. మామూలుగా మాట్లాడేటప్పుడు మాటకూ మాటకూ మధ్య కొంత జాగా ఉంటుంది. ఈ జాగా సమయంలో మరొకరి మాటలను ప్రసారం చేసే విషయమై వారు కృషిచేస్తున్నారు.

ప్రస్తుతం ఏదేని రెండుకేంద్రాల మధ్య ప్రీక్వెన్సీలు ముందుగానే నిర్ణయింపబడి ఉన్నాయి. వీటిని ఉపయోగించినప్పుడు ఇవి జాగా పడిఉంటాయి. చేయనున్న ప్రయోగంలో ప్రీక్వెన్సీలు ముందుగానే నిర్ణయింపబడి ఉండవు. అవసరమైనప్పుడు జాగాగాఉన్న ప్రీక్వెన్సీని కేటాయిస్తారు. ప్రసార వాహనాన్ని నెరపటం ఈప్రయోగాల ప్రాథమిక ఉద్దేశం.

అననుకూల వాతావరణ పరిస్థితులలో సంకేతాల ప్రసారం. వివిధ శబ్ద ఛానెల్‌లలోకూడిన టెలివిజన్. సంచార సమాచార వాహనాలనుంచి టెలివిజన్‌కుచిత్రాలు పంపటం, చిత్రంతోపాటు అదనపు వివరాలను ప్రసారం చేయటం వీటన్నింటికీ సంబంధించి అని ప్రయోగాలు నిర్వహించబడతాయి. ఫ్రాన్స్, విడేశాలలోని కేంద్రాల మధ్య టెలికమ్యూనికేషన్ సంబంధాలను ఏర్పరచటంకూడా సూచింపబడింది.

సింఫోనీ ప్రస్తుతం ఉన్న స్థానంనుంచి కనిపించే భూభాగంనుంచి సంకేతాలను అందుకొని రెండు మండలాలకు, అంటే ఐరోపా. ఆఫ్రికాలకు, ఉత్తర దక్షిణ అమెరికాలకు వాటిని ప్రసారం చేస్తుంది.

భారతదేశానికి ఉపయుక్తంగా ఉండేందుకై సింఫోనీ స్థానాన్ని మార్చవలసి ఉంటుంది. భూమధ్యరేఖకు తూర్పుదిశగా దీనిని మారుస్తారు. భారత దేశంలోని మారు భూకేంద్రాలు దీనితోపాటు పని చేస్తాయి. ప్రస్తుతం ఢిల్లీ, అహమదాబాదులలో ఉన్న భూకేంద్రాలకు అదనంగా మద్రాసులో మూడవభూకేంద్రం నెలకొల్పబడుతుంది. కృత్రిమ ఉపగ్రహం ఈ మూడుకేంద్రాలను కలుపుతుంది. ఇంకా ఎక్కువ సంఖ్యలో సంభాషణలను ప్రసారమయేటట్లు వీలుకల్పించే నూతనపద్ధతులను పరీక్షించేందుకు ప్రయోగాలు జరుగుతాయి. సిగారమధ్య టెలికమ్యూనికేషన్లకు సంబంధించి వర్షా సమయంలో ఏర్పడే సమస్యలను పరిష్కరించే నూతన పద్ధతులను రూపొందించటంలో ఈప్రయోగాలు తోడ్పడుతాయి. వర్షా సమయంలో అన్ని నగరాలమధ్య వర్షా ఒకేవిధంగాఉండదని కనుగొనబడింది. అయితే కృత్రిమ ఉపగ్రహం సహాయంతో ఈ సమస్యను పరిష్కరించవచ్చును. జాగా ఉన్న సర్క్యూట్లను అవసరమైనమార్గాలకు కేటాయిస్తారు. ఈవిధంగా అతితక్కువ నవసాధ సంపత్తితో అత్యధికప్రయోజనాన్ని పొందవచ్చు.

ఒక కేంద్రంనుంచి శబ్ద ప్రసారాలను దేశంలోని అన్ని ప్రాంతాలకూ కృత్రిమ ఉపగ్రహం సహాయంతో ప్రసారంచేసే విషయంలోకూడా ప్రయోగాలు నిర్వహిస్తారు.

మోహన్ సుందర రాజన్

విటమిన్ల పాత్రపై తిరుపతిలో పరిశోధనలు

శరీరంలో జీవకణాలవృద్ధికీపునరుత్పత్తికి విటమిన్లు కీలకమైనట్టివి. మాంస గ్రంథులనుంచి జీవకణాలలో జరిగే రసాయనిక ప్రక్రియ (మెటాబోలిజమ్)లకు విటమిన్లు తోడ్పడుతున్నాయని రుజువైంది. కనుక మాంస గ్రంథులనుంచి హార్మోన్ల ప్రసారానికి విటమిన్లు దోహదించేసే అవకాశం ఉన్నది.

తిరుపతిలోని వెటరినరీ కాలేజీలో వివిధ యాలజక్షుల బృందంవారు ప్రస్తుతం ఈ అవకాశం గురించి పరిశీలనలు జరుపుతున్నారు. ఇందుకుగాను ఈబృందంవారు "ఎ" "ఇ" విటమిన్లను తీసుకొని మాంస గ్రంథులలోని జీవకణ స్థాయిలలో వీటి కార్యకలాపాలను పరిశీలించ పూనుకొన్నారు.

అమెరికా ప్రభుత్వం ఈ పరిశోధనకు పి.ఎల్-480 నిధులనుంచి రెండు లక్షల రూపాయల విలువమిచ్చి తోడ్పడుతున్నది.

తిరుపతి వెటరినరీ కాలేజీ విజియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కె. సత్యనారాయణరావు ఈపరిశోధన సత్ఫలితానికి అధ్వర్యం వహిస్తున్నారు. ఎండోక్రినాలజీ విద్యుపరిహార్మోన్ (ఎసిటిహెచ్) ఇన్సులిన్ హార్మోన్ల ప్రసారంపై ఈరెండు విటమిన్ల దూమిక ఏమిటో తెలుసుకోటానికి ప్రస్తుతం తమ బృందం పరిశోధన జరుపుతున్నదని డాక్టర్ సత్యనారాయణరావు చెప్పారు. "ఎ" విటమిన్ ఉండవలసిన దానికంటె ఏమాత్రం ఎక్కువగాఉన్నా, అంత ప్రమాణంలో "ఇ" విటమిన్ తగ్గిపోతుంది. పరిణామంగా జీవకణాలలో పోషకత్వం తగ్గిపోవటం, హార్మోన్ల ప్రసారాన్నికి దెబ్బతలగటంజరుగుతుంది" అని ఆయన చెప్పారు.

తిరుపతి పరిశోధక బృందంవారు ఎలుకలను, జుంబేళ్ళను తమ ప్రయోగాలకు వినియోగించుకొంటున్నారు. విటమిన్లు తక్కువగాఉన్న ఆహారాలను వీటికి మేపుతారు. పోషక లోపం తగ్గిన సూచనలు కనపడేవరకు అవని చేస్తారు. ఈ జంతువులు జీవించి. అవసానదశవచ్చే సమయంలో వాటిరక్తాన్ని సేకరించి. వాటిని చంపివేస్తారు. వాటి రక్తంలోని రసాయనిక పదార్థాలు, రేడియో ఇమ్యునో-ఎ సే ద్వారా హార్మోన్ ప్రమాణాన్ని అంచనావేస్తారు.

ఈ రంగంలో ఇంకాఎంతో కృషిచేయవలసి ఉన్నదని ఈయన అంటారు. తమ బృందం అవుల పైకూడాపరిశోధనలుచేయాలని కొంటున్నదని చెప్పారు. డాక్టర్ సత్యనారాయణరావు "అంతటితో హోమియో సైన్సువారిది" అని అంటారాయన

డి.కామ్(ఎఎంసి)మే'76 పరీక్షలు
ఎస్.ఎస్.సి/ఎస్.ఎస్.ఎల్.సి/హైదరాబాదు మెట్రిక్ చదివిన వారు అర్హులు
ఎన్‌రోల్‌మెంట్‌కు ఆఖరు తేది 8.11.75
ప్రాస్పెక్టస్ రు. 1/- పంపండి
నేషనల్
ఎడ్యుకేషన్ సెంటర్
చిక్కడపల్లి. హైదరాబాదు-500020.

Phone:- 62986
JAGRUTI
ROLLING SHUTTERS
1-7-152/2, BAKARAM, HYD-48

బ్రహ్మాండమైన 10% తగ్గింపు: దీపావళి వరకుమాత్రమే!
హెచ్. ఎం. వి. పిలిప్స్, మర్ఫీ, బుష్‌నెల్సా, సాంత్రు,